
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 6
సంపుటి : 4, సంచిక : 12 | డిసెంబర్ 13, 2025 | వెల : రూ.3-00




రూ.750 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా..!

# జనగణనకు జై..

- రూ.11,718 కోట్లు కేటాయింపు
- 2027 జనాభా లెక్కల నిర్వహణ కోసం..
- భారత్‌లో తొలిసారి డిజిటల్ పాపులేషన్ సెన్సస్
- సెంట్రల్ మినిస్టర్ అశ్వినీ వైష్ణవ్ వెల్లడి





**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

జనగణనకు కేంద్రం జై కొట్టింది. 2026-27ల్లో దేశవ్యాప్తంగా 2 దశల్లో జనగణన జరగనుంది. కేంద్ర కేబినెట్.. 2027 జనాభా లెక్కల నిర్వహణ కోసం రూ.11,718 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం తెలిపారు. ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

**- 'కొవిడ్' ఎఫెక్ట్.. వాయిదా**

వాస్తవానికి 2021లోనే జనగణన జరగాల్సి ఉంది. కానీ ఆనాడు కొవిడ్-19 మహమ్మారి విజృంభించడంతో జనాభా లెక్కల సేకరణను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తదుపరి జనగణన-2027లో జరుగుతుందని కేంద్రం వెల్లడించింది. 2027 మార్చి-1ని రిఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. భారతదేశంలో 150 ఏళ్లకు పైగా జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. అందుకు సంబంధించిన రికార్డులు అన్నీ మన వద్ద ఉన్నాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దానికి కొనసాగింపుగా 2027 జనగణన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా చూసుకుంటే ఈ జనగణన భారత్లో 16వది అవుతుంది. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత అయితే 8వది అవుతుంది. 1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ఆధారంగా ఈ సెన్సెస్-2027 జరగనుంది.


**- 2 దశల్లో జనగణన**

2025 జూన్ 16న విడుదల చేసిన గెజిట్ ప్రకారం, ఈ జనగణన మొత్తం 2 దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశ 2026 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య జరుగుతుంది. ఆయా రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సౌలభ్యాన్ని అనుసరించి 30 రోజుల వ్యవధిలో ఇది నిర్వహించబడుతుంది. ఈ దశలో హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ నిర్వహిస్తారు. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది. ఈ దశలో జనాభా గణన చేస్తారు. అయితే లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్ లాంటి మంచు ప్రాంతాల్లో, అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి 2026 సెప్టెంబర్లో జనాభా లెక్కల సేకరణ చేస్తారు. భారత్‌లో మొదటిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో జన గణన చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రజలు స్వయంగా ఎన్యూమరేషన్ చేసు కోవడం కోసం, హౌస్లిస్టింగ్ కోసం ప్రత్యేక టూల్స్ (హౌస్లిస్టింగ్ బ్లాక్ క్రియేటర్ వెబ్ మ్యాప్ టూల్)ను కూడా ప్రవేశ పెడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ జనాభా లెక్కల సేకరణలో భాగంగానే కుల గణన కూడా చేయాలని గతంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. దేశంలో మొదటిసారిగా డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నారు కాబట్టి, ఈ డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ, డేటా నిర్వహణ కోసం పెద్ద సంఖ్యలో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నారు. కనుక వారికి తాత్కాలిక ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.



# మహిళల భద్రత ప్రతిఒక్కరి బాధ్యత

- మహిళల సాధికారతపై పోలీసుల కొత్త సందేశం
- పోషించు - బోధించు భరోసా ఇవ్వు




**వేద న్యూస్, హైదరాబాద్ :**

మహిళల భద్రత, గౌరవం, స్వతంత్రత కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ పోలీసులు విడుదల చేసిన తాజా ప్రచార పోస్టర్ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. "పోషించు - బోధించు - భరోసా ఇవ్వు" అనే మూడు మాటలతో మహిళల సాధికారత

మిగతా 3వ పేజీలో..

# మేడారం అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క

**వేద న్యూస్, ములుగు:**

మేడారం సమ్మక్క - సారక్కలను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. అనంతరం మేడారం దేవాలయ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మంత్రి పొంగులేటి, మహిళా - శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కలిసి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండల పరిధిలో ఉన్న శ్రీ సమ్మక్క - సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ పనులను మంత్రులు పరిశీలించారు. పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలు, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్, రాతి స్తంభాల స్థాపన వంటి కీలక కార్యక్రమాల పురోగతిపై సమాచారం తీసుకున్నారు. అదేవిధంగా జంపన్న వాగు వద్ద జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు జారీ చేశారు. మంత్రులు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. వేగం పెంచి, నిర్ణీత సమయానికి పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులకు ఆదేశాలు ఇచ్చారు. రాబోయే మేడారం జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో అన్ని పనులు సమయానికి సిద్ధం కావాల్సిన అవసరాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారులు, ఆర్అండ్‌బి ఇంజినీరింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మేడారం జాతరకు ముందు అభివృద్ధి పనులు పూర్తి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు తెలిపారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

- సీపీ సన్ ప్రీత్ సింగ్




**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

ఈ నెల 21వ ఆదివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ ఆదాలత్ సంబందించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 21, ఆదివారం రోజున జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏ.ఎస్పీ శుభం, ఏసీపీ దేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్లు రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మద్దతుదారులకు కేటీఆర్ శుభాకాంక్షలు

- కాంగ్రెస్‌పై ప్రజావ్యతిరేకత ఉధృతమైందన్న అభిప్రాయం
- కాంగ్రెస్ దౌర్జన్యాల మధ్య గెలిచిన గులాబీ సైనికులను ప్రశంస
- ఫలితాలు ప్రభుత్వంపై పెరిగిన అసంతృప్తిని చూపిస్తున్నాయని వ్యాఖ్య



**హైదరాబాద్,వేద న్యూస్ :**

పంచాయతీ తొలి దశ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తరఫున జరిగాయని ఆరోపించిన దౌర్జన్యాల మధ్య కూడా సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ మద్దతుదారులకు ఆయన అభినందనలు తెలిపారు. సోషల్ మీడియాలో స్పందించిన కేటీఆర్, గ్రామస్థాయిలో కాంగ్రెస్‌పై పెరిగిన వ్యతిరేకతే ఈ ఫలితాలకు ప్రధాన

మిగతా 3వ పేజీలో..

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### – సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అక్రమ మద్యం రవాణా,విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో హెూల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మిన వారిపై ,కొనుగోలు చేసిన వారిపై నిఘా కఠినతరం చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈసందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు.ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం 90 కేసుల్లో 1337 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని , ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని,ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## ఉప సర్పంచ్ పదవికి ఫుల్ డిమాండ్.!

**వేద న్యూస్, శంకరపట్నం :**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీలలో జరిగే సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఇలా పదవి ఏదైనా కూడా దానికి ఫుల్ డిమాండ్ పెరిగింది. దీనికోసం అభ్యర్థులు నామినేషన్ వేసిన నుండి ఎన్నికల రోజు వరకు అహర్నిశలు కష్టపడుతూ, ఎన్నికలలో తాము గెలవడానికి నానా పాట్లు పడుతున్నారు. అంతేకాకుండా భారీ మొత్తంలో ఖర్చుకు కూడా వెనకాడడం లేదు. ఈ క్రమంలో రిజర్వేషన్లు అనుకూలించే ప్రాంతంలో అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలించని ప్రాంతంలో వార్డు మెంబర్ గా పోటీ చేసి, గెలిచి ఉపసర్పంచి పదవిని కైవసం చేసుకోవడానికి ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. పంచాయతీ నిధులు, బిల్లుల చెల్లింపులో సర్పంచ్, సెక్రటరీతో పాటు ఉపసర్పంచులకు కూడా జాయింట్ చెక్ పవర్ ఉండడంతో ఉపసర్పంచ్ పదవికి నేడు ఫుల్ డిమాండ్ పెరిగినది. దీనికోసం మేజర్ గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ పదవి కోసం 5 నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేయడానికి ఆశావాహులు వెనకాడడం లేదు. అంతేకాకుండా చిన్నచితక గ్రామపంచాయతీలలో 2 లక్షల వరకు కూడా ఖర్చు చేస్తామని బాహాటంగానే చెబుతున్నారు. అంటే నేడు ఉపసర్పంచి పదవికి ఎంత డిమాండ్ ఉందో అర్థమవుతుంది. దీనికోసం ఇప్పటి నుండే వార్డు సభ్యుల్లో ఎవరు గెలుస్తారో ముందే పసికట్టి, వారిని కాకా పట్టి ట్రాక్ లో పెట్టి, ఉప సర్పంచ్ పదవి కోసం తమకు మద్దతు తెలిపితే ఇంత అమౌంట్ ఇస్తానని ముందే ఒప్పందాలు కూడా చేసుకుంటున్నారని సమాచారం. దీనికోసం గెలిచే వార్డు సభ్యుల దగ్గరికి వెళుతూ, వారికి నగదు తో పాటు బహుమతులను కూడా ఆఫర్లు చేస్తున్నారని వినికిడి. ఒకప్పటి రాజకీయాల లో నిజమైన నాయకులతో, ప్రేమ, అభిమానాలు, నమ్మకాల మధ్య ఎన్నికలు జరిగేవి. నేడు దానికి భిన్నంగా ప్రతీది కూడా కమర్షియల్ గా మారి ప్రతి పదవికి గింత రేటు అనే మాదిరిగా తయారయింది.లేదు అలా తయారు చేసినారు నాయకులు, పార్టీలు. ఇటువంటి పరిస్థితులలో రిజర్వేషన్లు అనుకూలించని ఆశావహులు కనీసం ఉప సర్పంచి పదవితోనైనా సరిపెట్టుకోవచ్చనే ఆశతో తమకు తోచిన మార్గంలో తమ ప్రయత్నాలను ముమ్మారం చేస్తూ, ఎన్నికలకు వెళ్తున్నారు. దీనితో సర్పంచ్ పదవితో పాటు ఉపసర్పంచ్ పదవి కూడా ఖరీదు అయినదని భావిస్తున్నారు. అందరూ ప్రస్తుత రోజులలో రాజకీయం అంటేనే ఖరీదుగా మారిందని, రాజకీయంలోకి వెళ్లాలంటే డబ్బు ఉంటేనే వెళ్లాలనే భ్రమ ను కలిగిస్తున్నారు. ఈ నాయకులు ఈ పార్టీలు .చూద్దాం.! మరి మరో రెండు రోజులలో వీరి పాచికలు ఎలా పారుతాయో? వీరు అనుకున్నది సాధిస్తారో? లేదో?అన్న విషయం మరో రెండు రోజుల్లో తేలిపోనున్నది.

## బీఆర్ఎస్ సర్పంచ్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలి

**వేద న్యూస్, కాసిపేట :**



### – దుర్గం చిన్నయ్య పిలుపు

మండలంలోని దేవాపూర్, కాసిపేట మేజర్ పంచాయతీలు, ముత్యంపల్లి, పెద్దనపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్పష్టం చేశారు. శుక్రవారం కాసిపేట మండల పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున జరిగిన విస్తృత ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.దేవాపూర్‌లో మడావి అనంతరావు, ముత్యంపల్లిలో కోవ సింధు, పెద్దనపల్లిలో కల్వల శరత్ తరపున నిర్వహించిన భారీ ర్యాలీల ద్వారా ప్రజల్లో మంచి ఉత్సాహం కనిపించింది. ర్యాలీల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్‌కు తమ మద్దతు ప్రకటించారు.దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ, "బీఆర్ఎస్ హయాంలో గ్రామాల అభివృద్ధి, సంక్షేమం అందరికీ అందిన అనుభవం. తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రెట్టింపు సంక్షేమ పథకాలు, గ్రామ స్థాయిలో శాశ్వత అభివృద్ధి జరగడం ఖాయం" అని పేర్కొన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లు రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ సర్పంచ్ ఆడె బాదు, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ సర్పంచ్ గా పబ్బు సతీష్



### – ఉప సర్పంచ్ గా పుల్ల శ్రీనివాస్

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా పబ్బు సతీష్ కు ప్రజలు పట్టం కట్టారు. గతంలో నిజాయితీగల జర్నలిస్ట్ గా పేరుపొందిన, ఓ ప్రైవేటు విద్యాసంస్థను నడిపించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత, ఊర్లో మరకలేని మనిషిగా గుర్తింపు పొందడం తదితర లక్షణాలు కలిగిన వ్యక్తి అవడంతో పబ్బు సతీష్ వైపు ప్రజలు మొగ్గుచూపారు. కమలాపూర్ గ్రామంలో మొత్తంగా 9,754 ఓటర్లు ఉండగా 7,779 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో రిజెక్ట్ అయినవి 146 ఓట్లు, నోటా కి 48 ఓట్లు పడ్డాయి. కమలాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా మొత్తం ఎనిమిది మంది బరిలో ఉండగా బైరి దశరథం, పబ్బు సతీష్ ఇద్దరి మధ్యే పోటీ రసవత్తరంగా సాగింది. బైరి దశరథం 2,642 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలువగా పబ్బు సతీష్ దాదాపుగా మొత్తం పోలైన ఓట్లలో సగానికి పైగా ఓట్లు 4,792 సాధించి 2,150 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈసారి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఊరు ఊరంతా ఒక్కటై ఎలాగైనా ఒక నిజాయితీపరుడిని, ఊరి సమస్యలు తెలిసిన వ్యక్తిని, గ్రామ అభివృద్ధికి తోడ్పడే వారిని గెలిపించాలని కంకణం కట్టుకొని ఆ తీరుగానే ప్రజలు తీర్పునిచ్చారు. డబ్బులు, మద్యం అభ్యర్థులు కొంతమంది పంచినప్పటికీ వాటిని కాదనకుండా ప్రజలు తీసుకుని ఎవరికి వేయాలో ఆలోచించి వారికే ఓటు వేశారు. పోటీలో నిలిచిన మిగిలిన అభ్యర్థులు అంకర్ అశోక్ 42 ఓట్లు, వెంగళ విజయ్ 37 ఓట్లు, కిన్నెర కృష్ణమూర్తి 33 ఓట్లు, ఎడ్ల వెంకటేశ్వర్లు 24 ఓట్లు, మౌటం రాజు 9 ఓట్లు, బైరి రాకేష్ కుమార్ 6 ఓట్లు సాధించారు. ఇక ఉప సర్పంచ్ విషయానికి వస్తే పుల్ల శ్రీనివాస్ ను వార్డు మెంబర్ లంతా కలిసి ఎన్నుకున్నారు.

## ఆ కులం ఓటర్లపై వివక్ష ఎందుకు..!?

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి డబ్బు, మద్యం, బహుమతుల వంటివి ఆఫర్లు చేస్తూ, తమ ఓటు బ్యాంకు ను రాబట్టుకోని ఎన్నికల్లో తాము గెలవడానికి నానా పాట్లు పడుతున్నారు. దీనిలో భాగంగా గ్రామంలో బ్యాట్ గుర్తు కలిగిన ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికలలో నామినేషన్ వేసినప్పటినుండి ఇప్పటివరకు కనీసం ప్రజల వద్దకు వచ్చి ప్రచారం చేయని పరిస్థితి. అసలు ప్రజల వద్దకు రాకుండా, ప్రచారానికి రాకుండా, ప్రజా సమస్యలను తెలుసుకోకుండా ఎన్నికలకు వెళితే రేపు గెలిచి ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించి గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు?. అంతేకాకుండా ఈ అభ్యర్థి ప్లేసులో ఆమె కొడుకు ఎన్నికలలో అన్నితామై నడిపిస్తూ,తాము ఎన్నికలలో గెలవడానికి కులాల వారిగా భారీ మొత్తంలో డబ్బులను,మద్యం పంచుతూ, ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నంలో ఆ కులాలలో కొంతమంది పై వివక్ష చూపిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. కులాల వారిగా డబ్బులు పంచె క్రమంలో పేరు, పలుకుబడి ఉన్నవారికి డబ్బులను ఇస్తూ, మిగతా వారిని పట్టించుకోకపోవడంతో వారు తీవ్ర అసహనానికి గురి అవుతున్నారు. అసలు ఎన్నికలలో మద్యం డబ్బులు పంచడమే నేరం.! మరి అటువంటి అప్పుడు కులాల వారీగా విభజించి డబ్బులు పంచుకుంటూ, కులంలోని కొంతమంది పై వివక్ష ఎందుకు చూపుతున్నారని? వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ పంచే క్రమంలో అందరికీ ఎందుకు పంచడం లేదు? అని వారు ప్రశ్నిస్తున్నారు.మరి వీరు అసలు స్థానిక లీడరా.! అంటే కానీ కాదు. రేపు గెలిచినా కూడా స్థానికంగా ఉండరు. అటువంటి అప్పుడు మరి ఈ ఓటర్ల పై ఈ వివక్ష చూపడం ఎందుకని?ప్రజలు అడుగుతున్నారు. ఒకవేళ పొరపాటున ఈ అభ్యర్థి గెలిచినా కూడా కొన్ని రోజుల తర్వాత సర్పంచ్ ఎవరో తెలియని పరిస్థితి ఉంటుందని గ్రామ ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఎందుకంటే దీనికి కారణం అతడు స్థానికంగా లేకపోవడమే. మరి.! ఆ సమయంలో ఊరికి సర్పంచ్ లు ఎంత మంది ఉంటారో? లేదా 10 పదిమంది సర్పంచులు ఉంటారో అర్థం కాని పరిస్థితి ఉంటుందని, కూడా వారంటున్నారు. కావున గ్రామ ప్రజలు దీనిపైన దృష్టి పెట్టి ఇటువంటి అభ్యర్థులను ఓ కంట కనిపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అంటున్నారు. మరి ఆ సర్పంచ్ అభ్యర్థి భవిష్యత్తు ఎలా ఉంటుందో మరో రెండు రోజుల్లో తేలనున్నది.



## సర్పంచ్ గా గెలుపు...తల్లి మృతి..!

### – విషాద ఛాయలు అలుముకున్నా గ్రామం

**వేద న్యూస్, రుద్రూర్ :**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొంది సంబరాలు చేసుకుంటున్న సమయంలో సర్పంచ్ తల్లి మృతి చెందింది. రుద్రూర్ మండలం రాణంపల్లి సర్పంచిగా కే.శంకర్ గెలుపొందాడు. గురువారం రాత్రి విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఆయన తల్లి లింగవ్వకు ఛాతిలో నొప్పి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గ్రామన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

### – సర్పంచ్ అభ్యర్థి నిమ్మ స్వప్న- గోపాల్ రెడ్డి

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నిమ్మ స్వప్న – గోపాల్ రెడ్డి, గెలుపు కొరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలతో కలిసి దేశాయిపల్లి గ్రామం లో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అధికార పార్టీనీ గెల్పిస్తేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని స్నేహశీలి,సౌమ్యురాలు, అయిన నిమ్మ స్వప్న-గోపాల్ రెడ్డి,వాళ్ళ కత్తెర, గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని ప్రజలను కోరిన చొప్పదండి శాసన సభ్యులు డీసీసీ అధ్యక్షులు డా మేడిపల్లి సత్యం, ఆయన వెంట గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ రాజుపై దాడి?

**వేద న్యూస్,వేములవాడ:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రూరల్ మండలం నాగయ్య పల్లెకు చెందిన రొండి రాజుపై దుండగులు కత్తులతో దాడికి పాల్పడ్డారు .శుక్రవారం తెల్ల వారు జామున గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు దుండగులు రాజు పై దాడికి ప్రయత్నించగా దాడి నుండి తప్పించుకునే ప్రయత్నంలో తల భాగంలో కత్తిపోటుకు గురయ్యాడు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ వేములవాడలోఈ దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. తీవ్ర గాయాలైన రాజును స్థానికులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాస్పిటల్‌కు వెళ్లి రాజును పరామర్శించారు.తనపై దాడికి పాల్పడింది నాగాయపల్లి గ్రామానికి చెందిన శివతో పాటు మరో వ్యక్తి అని రాజు తెలిపాడు. జరిగిన సంఘటనపై వేములవాడ రూరల్ మండల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వర్షకొండ సర్పంచ్‌కు ఘన సన్మానం

**వేద న్యూస్,ఇబ్రహీంపట్నం :**



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పోనుకంటి వెంకట్‌ను శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సర్పంచ్  పాత్ర కీలకమని, సర్పంచ్ కృషితోనే గ్రామం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. వర్షకొండ సర్పంచ్, పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాతో సన్మానించారు. వర్షకొండ సర్పంచ్ పోనుకంటి వెంకట్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు, పెద్దలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, ఆవుల శ్రీనివాస్, గుర్రు నిల, అరేపెల్లి సాయమ్మ, పిస్కా చంద్రశేఖర్, తుమ్మల జయ, దుబాసి నవనీత, కాళేశ్వరం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్ లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు వీరే

**వేద న్యూస్, రుద్రూర్ :**

స్థానిక ఎన్నికలలో భాగంగా  గురువారం విడుదలైన ఎన్నికల ఫలితాలలో రుద్రూర్ మండలంలో సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు. వివరాలు ఇలా ఉన్నాయి. అక్బర్ నగర్ గ్రామ సర్పంచ్ గా మధునూరి సీతారామ రాజు, అంబం గ్రామ సర్పంచ్ గా కుర్లం గంగాధర్, చిక్కడపల్లి గ్రామ సర్పంచ్ గా మచ్కూరి రమేష్, కొందాపూర్ గ్రామ సర్పంచ్ గా గొంటి సాయిలు, రాయకూర్ గ్రామ సర్పంచ్ గా పెంట గంగమ్మ, రాయకూర్ క్యాంపు గ్రామ సర్పంచ్ గా పరుచూరి పద్మ, రాణంపల్లి గ్రామ సర్పంచ్ గా కొండల్వాడి శంకర్, రుద్రూర్ గ్రామ సర్పంచ్ గా ఇందూరు సునీత, సిద్దాపూర్ గ్రామ సర్పంచ్ గా బక్కుల అనిత, సులేమాన్ నగర్ గ్రామ సర్పంచ్ గా అఫ్రిన్ బేగం లు గెలుపొందారు.

**ఉప సర్పంచ్లుగా గెలుపొందిన అభ్యర్థులు**

అక్బర్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ పఠాన్ హబీబ్ ఖాన్, అంబం ఉప సర్పంచ్ గా రేపల్లి సాయిప్రసాద్, బొప్పాపూర్ ఉపసర్పంచ్ గా  పట్ల సురేష్, చిక్కడపల్లి ఉపసర్పంచ్ గా పట్ల కళ్యాణ్, కొందాపూర్ ఉప సర్పంచ్ గా నీరడి సాయిలు, రాయకుర్ ఉపసర్పంచ్ గా తోడ్కర్ అర్చన, రాయకుర్ క్యాంపు ఉపసర్పంచ్ గా అరసాయి బేగం, రాణంపల్లి ఉప సర్పంచ్ గా షేక్ షాదుల్, రుద్రూర్ గ్రామ ఉప సర్పంచ్ గా షేక్ నిస్సార్, సిద్దాపూర్ ఉప సర్పంచ్ గా మల్లమరి శంకర్, సులేమాన్ నగర్ ఉపసర్పంచ్ గా షేక్ షాదుల్ లు గెలుపొందారు.

## ఏడుపాయల ఆలయంలో
# మొక్కలు తీర్చుకున్న సర్పంచ్

**వేద న్యూస్, టేక్మాల్:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ ఎలుపెట్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఎల్లారెడ్డి మాధవి నర సింహారెడ్డి శుక్రవారం ఏడుపాయల వన దుర్గ భవాని మాతకు మొక్కలు చెల్లించుకున్నారు. తాను సర్పంచ్ గా గెలిస్తే అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటానని మొక్కినట్టు వారు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.తనని బలపరిచిన ఎల్లారెడ్డి అంజిరెడ్డి, మరియు శ్రీనివాస్ రెడ్డి ,సంజీవరెడ్డి, కే,రాములు యాకూబ్ ,బాలయ్య, రమేష్ ,జనార్ధన్, పెంటయ్య ,వీరేశం, కిష్టయ్య,వెంకట్ గౌడ్, సాయిలు, రాములు ,సంజీవులు, నరేష్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా
# జరిగేందుకు ప్రజలు సహకరించాలి

**వేద న్యూస్, కరీంనగర్:**



ఈ నెల 14న జరగనున్న రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కట్టుది ట్టమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ కమీ షనర్ గౌష్ ఆలం భారతీయ నాగరిక్  సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధ ఆజ్ఞలను విధిస్తూ, ఉత్త ర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మాన కొండూరు, శంకరపట్నం మండలాల పరిధిలో ఈ ఉత ్ర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది అని తెలిపినారు. ఈ ఉత్తర్వులు శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి ఈ నెల 14 ఆదివారం రాత్రి 11:59 గంటల  వరకు అమలులో ఉంటాయి. కావున ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# వైభవంగా భైరవాష్టమి

**- సిద్దుల గుట్టపైన కొలువైన కాలభైరవ  దర్శనం కోసం బారులు తీరిన జనం**

**వేద న్యూస్, హనుమకొండ :**



హనుమకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దులు గుట్టలో స్వయంభుగా వెలసిన కాలభైరవుని దేవస్థానంలో శుక్రవారం కాలభైరవ జయంతి సందర్భంగా భైరవష్టమి ఘనంగా నిర్వహించారు. కాలభైరవ దేవాలయ ప్రధాన పూజారి వినయ్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 3 గంటల నుండి కాలభైరవునికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం అర్చనలు, అలంకరణ చేసిన తరువాత భక్తుల దర్శనార్థలు ఏర్పాటు చేశారు. కొండపై కొలువైన కాలభైరవుని దర్శించుకోవడానికి ఓరుగల్లు నగర ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దేవాలయాన్ని పూర్తిగా బంతిపూలతో అద్భుతంగా అలంకరించడమే కాకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో వేలాది మంది ఈరోజు కాలభైరవుడ్ని దర్శించుకున్నారు. అనగా అష్టమి, భైరవాష్టమి రోజున కలభైరవ జయంతి రోజున జరిగే ప్రత్యేక యజ్ఞాలు కూడా నిర్వహించడంతో భక్తులు యజ్ఞంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అక్కడ మహాన్నదానంలో పాల్గొని ప్రసాదాలు కూడా స్వీకరించారు.  భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్ధుని గుట్ట మొత్తం భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్లలో రెండు గంటలకు పైగా వేచి ఉండి కాలభైరవుని దర్శించుకున్నారు. అదేవిధంగా గ్రహదోషాలు, కుజ దోషాలు, ఎలాంటి ఉన్నా కూడా తొలగిపోవాలని భైరవ దీపాన్ని వెలిగించారు. ప్రతి నెల అష్టమి, అమావాస్య పర్వదినాన నిర్వహించే అభిషేక అర్చనలలో ప్రత్యేకంగా భక్తులు పాల్గొని దోషాలు తొలగించుకొని పిల్లలు కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని ఆ దేవున్ని ప్రార్థించారు. కాలభైరవి జయంతి ఉత్సవాలలో పెద్ద ఎత్తున మహిళలు కుటుంబ సమేతంగా వచ్చి దర్శనాలు చేసుకొని పూజల్లో పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్, 53వ డివిజన్ సోదా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత మరింతగా పెరుగుతోంది. ఉత్తరాది నుంచి విస్తారంగా వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు పడిపోయాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా నమోదవుతున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం, శనివారం రాష్ట్రవ్యాప్తంగా శీతల గాలులు, అతి శీతల పవనాలు వీచే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి శ్రావణి పేర్కొన్నారు. కొండ ప్రాంతాలు, అడవి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు రాత్రి, తెల్లవారుజామున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో పొగమంచు తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉదయం వేళల్లో రహదారి ప్రయాణాల్లో విజిబిలిటీ తగ్గే అవకాశం ఉన్నందున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వ్యవసాయ కార్యకలాపాల్లో కూడా శీతల ప్రభావం కనిపించే అవకాశాలు ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. రోజురోజుకూ పెరుగుతున్న చలితో ప్రజలు శీతకాల దుస్తులు, హీటర్లు, దుప్పట్లు వినియోగం పెంచుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం, రాత్రి వేళల్లో బయటి కార్యకలాపాలు తగ్గినట్లు గమనించబడింది. రాష్ట్రవ్యాప్తంగా చలి కొనసాగనున్న నేపథ్యంలో వాతావరణ శాఖ తరచూ తాజా సమాచారం అందజేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది.

# గ్రామాల అభివృద్ధికే ప్రాధాన్యం

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ**

**- నల్లగొండ నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధికి నిధుల హామీ**

**వేద న్యూస్, నల్లగొండ ప్రతినిధి:**



నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధినే అత్యున్నత ప్రాధాన్యంగా భావిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మండలాల్లోని పలు గ్రామాల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను క్యాంపు కార్యాలయంలో కలిసి అభినందించిన ఆయన, గ్రామాల అభివృద్ధి కోసం ఎంత నిధులైనా కేటాయించేందుకు తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం కావడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లకు సూచనలు చేసిన వెంకట్‌రెడ్డి, పదవులు శాశ్వతం కాదన్న వాస్తవాన్ని గుర్తుచేశారు. వచ్చిన అవకాశాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించుకోవాలని, పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువస్తూ పరిష్కార మార్గాలు కనుగొనడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్య ఉంటే నిస్సంకోచంగా తన దృష్టికి తీసుకురావాలని కోరిన ఆయన, అందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల అభ్యున్నతి కోసం పనిచేయడమే తన ప్రధాన ధ్యేయమని ప్రకటించారు. గ్రామాలు పురోగమిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చింది ప్రజల నమ్మకమేనని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానని వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలు, ఉపాధి అవకాశాల పెంపు వంటి విషయాల్లో ప్రత్యక్షంగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

# మహిళల భద్రత ప్రతిఒక్కరి బాధ్యత

పట్ల స్పష్టమైన దృక్పథాన్ని ఈ సందేశం ప్రజలకు చేరవేస్తోంది. పోస్టర్‌లోని బొమ్మల్లో స్వేచ్ఛగా నడుస్తున్న మహిళను రక్షణాత్మకంగా కప్పిన చేతుల రూపం సమాజం మొత్తం మహిళలకు భరోసాగా నిలవాలనే సంకేతాన్ని ఇస్తోంది. ప్రతి ఇంటి నుంచి ప్రతి వీధి వరకు మహిళలు భయపడకుండా నడవడానికి అనువుగా ఉండే వాతావరణం సృష్టించాల్సిన అవసరాన్ని ఇది గుర్తుచేస్తుంది. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు సమాజం జాగరూకత తప్పనిసరి అని పోలీసులు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు, వేగవంతమైన స్పందన వ్యవస్థలు, అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలు ఇటీవలి కాలంలో మంచి ఫలితాలు అందిస్తున్నాయి. ఈ ప్రచార సందేశం ద్వారా మహిళలకు భరోసా, సమాజానికి బాధ్యత, పోలీసులకు కర్తవ్యస్ఫూర్తి అన్న మూడు కోణాల్లో స్పష్టమైన దిశానిర్దేశం కనిపిస్తోంది. భద్రత, గౌరవం, స్వేచ్ఛ మహిళల హక్కులని, వాటిని కాపాడటం సమాజం మొత్తం బాధ్యతగా తెలంగాణ పోలీసులు మరొకసారి తెలియజేశారు.

# బీఆర్ఎస్ మద్దతుదారులకు కేటీఆర్ శుభాకాంక్షలు

కారణమని పేర్కొన్నారు. కేటీఆర్ తన సందేశంలో, పంచాయతీ ఎన్నికల కోసం స్వయంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు చేసినా కూడా పోటీచేసిన ప్రాంతాల్లో కాంగ్రెస్ కనీసం 44 శాతం స్థానాలు కూడా దాటలేదని వ్యాఖ్యానించారు. ఇది ప్రభుత్వంపై ప్రజల అసంతృప్తి ఎంత తీవ్రంగా ఉందో స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. గ్రామాల్లో ప్రచారం ప్రారంభమైనప్పటి నుంచి కాంగ్రెస్ పాలనపై పల్లె ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని, మొదటి దశ ఫలితాలు దీనికి నిలువెత్తు ఉదాహరణ అని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్‌ను ప్రత్యామ్నాయంగా ప్రజలు మళ్లీ పరిశీలిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని ఈ ఫలితాలు స్పష్టంగా చాటుతున్నాయని అన్నారు. రాబోయే మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పనులపై ఏమీ చేయదన్న నమ్మకంతోనే పల్లెలో ప్రతికూల తీర్పు వచ్చినట్లు  వైఫల్యాల జాబితాను కూడా ప్రస్తావించారు. ఆరు గ్యారెంటీల పేరుతో చేసిన హామీలు నెరవేర్చలేక ప్రజలను మోసగించారని, పెన్షన్ పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం వంటి పథకాలపై చేసిన దగా ఇప్పుడు గ్రామాల్లో ప్రతిఫలిస్తోందని అన్నారు. యూరియా కొరత, బోనస్ హామీలు అమలు కాని పరిస్థితి, రైతులు తమ పంటను అమ్ముకోలేని ఇబ్బందులు ఇవే పల్లె ప్రజలను ఆలోచింపజేశాయని తెలిపారు.

# అంతరాయం లేకుండా ఎన్నికలు జరగాలి



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి, ఈ నెల 14న జరుగనున్న రెండవ విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను వివరంగా పరిశీలించారు. ఈ విడతలో నాలుగు మండలాల్లో నిర్వహించనున్న పోలింగ్‌కు సంబంధించి పోలింగ్ సామగ్రి, లాజిస్టిక్స్, సిబ్బంది కేటాయింపు మరియు భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ఎటువంటి అంతరాయం లేకుండా ఎన్నికలు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. తదుపరి, దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి మరియు వేకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న హరిత పర్యావరణహిత పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కూడా జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. పర్యావరణ హిత చర్యలు, శుభ్రత, తాగునీటి సదుపాయాలు, సౌకర్యవంతమైన వ్యవస్థలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో జెడ్పీ సీఈఓ రాం రెడ్డి, జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీఓ ఉమారాణి, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సేవే మా మార్గం

- ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి
- పాపక్కపల్లి సర్పంచ్ అభ్యర్థి కే విజయ మహేందర్

**వేద న్యూస్, జమ్మికుంట:**

ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తమను ఆదరించి.. ఆశీర్వదించాలని ప్రజలను పాపక్కపల్లి సర్పంచ్ అభ్యర్థి కాత్మండి విజయ మహేందర్ కోరుతున్నారు. ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని జనాన్ని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా వారు నిత్యం జనంతో మమేకమై.. ఆత్మీయంగా అందరినీ పలకరిస్తూ.. ఓట్లు అడుగుతున్నారు. ప్రజాశ్రేయస్సుయే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తమకు మద్దతు తెలపాలని ప్రజలను కోరుతున్నారు. ప్రజాసేవలో విశేష అనుభవం, ప్రజాసమస్యలపై అవగాహన, పరిష్కారానికి చొరవ చూపే తెగువ, ప్రజలకు సేవే పరమావధిగా భావించే మనస్తత్వం విజయ మహేందర్‌లది అని పలువురు చెప్పారు. సర్పంచ్‌గా వారి గెలుపునకు గ్రామస్తులు సంపూర్ణ మద్దతు, ఆశీర్వాదాలు అందజేయాలని పలువురు కోరుతున్నారు.

**ప్రజల్లో ఉండే వారికి మద్దతు**

ప్రజల్లో ఉంటూ.. ప్రజా శ్రేయస్సు, గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ.. ముందుకు సాగే వారికే జనం మద్దతు ఉంటుందని పలువురు గ్రామస్తులు చెబుతున్నారు.



ప్రజాసేవలో విశేష అనుభవం, ప్రజాసమస్యలపై అవగాహన, పరిష్కారానికి చొరవ చూపే తెగువ, ప్రజలకు సేవే పరమావధిగా భావించే మనస్తత్వం విజయ మహేందర్‌లది అని పలువురు చెప్పారు. సర్పంచ్‌గా వారి గెలుపునకు గ్రామస్తులు సంపూర్ణ మద్దతు, ఆశీర్వాదాలు అందజేయాలని పలువురు కోరుతున్నారు. గ్రామ



సర్పంచ్‌గా మహేందర్ పాపక్కపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం విశేషంగా కృషి చేశారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా ప్రస్తుతం బరిలో మహేందర్ సతీమణి విజయ బరిలో నిలవగా, ఆమె గెలుపు పట్ల మహేందర్ వర్గీయులు ధీమాగా ఉన్నారు.

**సం'క్షేమమే' వారి అజెండా..**

మహేందర్ సర్పంచ్‌గిరిలో నీటి సమృద్ధిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా నాటి మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవాలలో భాగంగా నాడు సర్పంచ్ హోదాలో మహేందర్ సదరు అవార్డును అందుకున్నారు. ఇంటింటికీ నీరు అందించే గ్రామ పంచాయతీగా చక్కటి పేరు గ్రామానికి లభించింది. ఇదొక్కటే కాదు.. గ్రామంలో ఇతర మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ అందేలా మహేందర్ తన వంతు కృషి చేశారు. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మహేందర్ సతీమణి విజయ బరిలో దిగగా, ఆమె విజయం ఖాయమని అభిప్రాయాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఉంగరం గుర్తుకు ఓటేసి విజయను సర్పంచ్‌గా గెలిపించాలని గ్రామస్తులను విజయ మహేందర్ వర్గీయులు కోరుతున్నారు.

# రూ.750 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా..!

**వేద న్యూస్, నిజాంపేట :**




మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాలోని బాచుపల్లి మండలం నిజాంపేట గ్రామ సర్వే నంబర్ 191లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా బృందం రక్షించింది. సుమారు 10 ఎకరాల ఈ భూమి మార్కెట్ విలువ రూ.750 కోట్లుకు పైగానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై హైడ్రా బృందం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. స్థానికుల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా హైడ్రా మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపారు. భూమిలో అక్రమ ప్రహరీలు, షెడ్డులు ఏర్పాటు చేసినట్టు గుర్తించారు. అధికారులు చేపట్టిన పరిశీలనలో ఆక్రమణలు స్పష్టంగా కనిపించడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ భూమిని రక్షించేందుకు హైడ్రా చర్యలు అత్యవసరమని పరిస్థితులు సూచించాయి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు, శాశ్వత నివాసాలపై ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ మిగతా అక్రమ నిర్మాణాలను తొలగించారు. ప్రహరీ గోడలు, షెడ్డులు వంటి అనధికార నిర్మాణాలను తొలగించడం ద్వారా భూమి ఆక్రమణను పూర్తిగా నిలిపివేశారు. ఈ చర్యలతో ప్రభుత్వానికి చెందిన 10 ఎకరాల భూమి తిరిగి స్వాధీనం కావడం స్థానికుల్లో ప్రశంసలు పొందింది. చివరగా, భూమి భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలకు గురికాకుండా ఉండేందుకు హైడ్రా బృందం చుట్టూ పూర్తి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, హెచ్చరిక బోర్డులను అమర్చింది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లు స్పష్టంగా సూచించే విధంగా ఏర్పాటు చేసిన ఈ చర్యలు భూమిని శాశ్వతంగా రక్షించనున్నాయి. నిజాంపేట పరిసరాల్లో భూములపై జరుగుతున్న అక్రమాలకు ఇది హెచ్చరిక స్వరూపంగా నిలవనుందని అధికారులు పేర్కొన్నారు.

# 'విజేత' ఆస్పత్రిలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్

- తక్కువ ఖర్చులో మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందే విధంగా..
- ఎన్ఐసీయూలో అందుబాటులోకి సీపాప్ మెషీన్

**వేద న్యూస్, జమ్మికుంట:**



హుజూరాబాద్ పట్టణంలోని విజేత పిల్లల ఆస్పత్రిలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించేందుకు అధునాతన పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆస్పత్రిలో (నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) ఎన్ఐసీయూలో శుక్రవారం అధునాతన సీపాప్ మెషీన్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు వెల్లడించారు. నవజాత శిశువులకు శ్వాసకోశ చికిత్సను మరింత మెరుగుపరచడంలో ఈ పరికరం కీలకం కానుంది. ముందు ముందు మరిన్ని అడ్వాన్స్‌డ్ పరికారాలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ, పరిసర ప్రాంత ప్రజలకు అత్యుత్తమ పిల్లల వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఆస్పత్రి నిర్వాహకులు అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆస్పత్రిలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంధం రవి వర్మ ఎంబీబీఎస్ (గాంధీ ఆస్పత్రి హైదరాబాద్), ఎండీ పీడియాట్రిక్స్(ఎంజీఐఎంఎస్, సేవాగ్రామ్) 24/7 అందుబాటులో ఉంటారని, ఆయన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# అందరినీ కలుస్తూ.. ఆత్మీయంగా ఓటు అభ్యర్థిస్తూ..

- ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి సౌజన్య భాస్కర్
- ఉంగరం గుర్తుకు ఓటేయాలని గడపగడపకు తిరుగుతూ క్యాంపెయిన్



**వేద న్యూస్, జమ్మికుంట:**

ప్రజాసేవే ధ్యేయంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దొగ్గల సౌజన్య భాస్కర్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గ్రామ ప్రజలందరినీ కలుస్తూ.. ఆత్మీయంగా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఉంగరం గుర్తుకు ఓటేయాలని కోరుతూ గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి సౌజన్య, మద్దతుదారులు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున జనంలోకి వెళ్తున్నారు.

**ఆశీర్వాదాలు పొందుతూ..**

ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి సౌజన్య భాస్కర్ దంపతులు ఓటు అభ్యర్థిస్తూ.. ప్రజల ఆశీర్వాదాలు పొందుతూ ముందుకు సాగుతున్నారని ఈ సందర్భంగా పలువురు పేర్కొంటున్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా తమ అడుగులు ఉంటాయని, అవినీతికి తావు లేకుండా పరిపాలన అందిస్తామని హామీనిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ముందుకు వచ్చిన తమను ఆదరించాలని సౌజన్య భాస్కర్ కోరుతున్నారు. అధికార పార్టీ నాయకుల సహకారంతో సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తామని చెబుతున్నారు. ఉంగరం గుర్తుకు ఓటేసి తమను గెలిపించాలని వినమ్రంగా కోరుతున్నారు.

# విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**వేద న్యూస్, హనుమకొండ :**



- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కాకతీయ విశ్వ విద్యాలయ గెస్ట్ హౌస్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం కుర్తా మరియు రిటైర్డ్ నాన్–టిచింగ్ ఉద్యోగుల సంఘం ఆహ్వానంపై జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశ అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్ల రూపాయలు మంజూరు చేసిన నిర్ణయాన్ని సమావేశంలో ముందుంచి ప్రశంసించారు. అదే విధంగా కాకతీయ విశ్వవిద్యాలయానికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణ విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను బలోపేతం చేయాలని విశ్రాంత ఆచార్యులు, ఎన్జీవో సంఘ ప్రతినిధులు కోరారు. గత రెండు దశాబ్దాలుగా రాష్ట్ర విశ్వ విద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని వారు స్పష్టం చేశారు. యూనివర్సిటీ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చూపిన చొరవను సంఘాలు ధన్యవాదాలు తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కలిసి సమిష్టిగా పని చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు సదానందం, కూరపాటి వెంకట్ నారాయణ, రవీందర్, ఎర్రగట్టు స్వామి, ఎర్రం రామ్ రెడ్డి, సమ్మయ్య, కందకట్ల సుధాకర్, అలాగే విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు నాగేశ్వరరావు, కృష్ణమాచారి, ప్రభాకర్, మల్లయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# దైవ సేవకులకు వస్త్రాల పంపిణీ

- దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

క్రిస్మస్ నూతన సంవత్సరము పురస్కరించుకొని దైవ సేవకులకు దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ వస్త్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్, కాజీపేట మూడు నగరాలలో ఉన్న దైవ సేవకులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశామని తెలిపారు. మనకు కనబడే దైవ సేవకులను గౌరవిస్తే దేవుని నీ గౌరవించినట్లు ఉంటదని అన్నారు. అందుకోసమే ఆధునిక కాలంలో సోషల్ మీడియా ఎక్కువ అవుతున్న కొలది యువత యువకులు చెడు మార్గం వెళ్లకుండా దైవ సేవకులు ఎంతో ప్రాయాసంతో మంచి మార్గంలో నడిపించుటకు చాలా ప్రయత్నం చేయడం వల్లనే ఈరోజుల్లో చాలామంది సన్మార్గంలో నడిపించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దైవ సేవకులు మరింత విశ్వాసులను తయారు చేయుటకు ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ చేసిన దైవ సేవకులు పుల్ల మధు, దైవ సేవకులు కాజీపేట మండల అధ్యక్షులు గడ్డం ప్రభాకర్, మండల సెక్రెటరీ మంద కుమార్ , హనుమకొండ అధ్యక్షులు కనకం కర్ణాకర్ , వరంగల్ దైవ సేవకులు జన్ను ప్రభాకర్, జెకె ప్రభాకర్,ఎర్ర ఏలియా , రేవ, రమేష్ పాల్,సింగరపు సునీల్ , జోయెల్ అబ్రహం రేవ, నగేష్, ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజేందర్ దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సింగారం సునీల్, దళిత క్రైస్తవ ఐక్యవేదిక జిల్లా నాయకుడు సందెల లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే కేయూ లక్ష్యం



- కేయూ విసి ఆచార్య కే ప్రతాపరెడ్డి


**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సర విద్యార్థిగా ప్రతి ఒక్కరూ గర్వపడాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ అధ్యక్షతన, కేయూ ఆడిటోరియంలో క్యాంపస్ కళాశాల విభాగాల మొదటి సంవత్సర విద్యార్థుల కోసం నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రాంకు ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యూనివర్సిటీలో వనరుల లభ్యత మేరకు సదుపాయాలు కల్పిస్తామని వాటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత మొదటి తరం విద్యార్థులుగా మీలో ఉన్న పట్టుదల, ఆసక్తిని కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యసాధన, ప్రణాళిక బద్ధంగా, కష్టపడే తత్త్వం పెంపొందించుకోవాలి, పరిపక్వత చెందిన పి.జి విద్యార్థులుగా జ్ఞాన సముపార్జన, స్కిల్స్, లీడర్షిప్, వ్యక్తిత్వంపై శ్రద్ధ వహించి, వాటిని పెంపొందించుకోని, ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. క్యాంపస్ లో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోని, అవకాశాలను అందిపుచ్చుకోవాలి, సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవాలని వివరించారు. నాణ్యమైన విద్యను అందించటమే కేయూ లక్ష్యమన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం డ్రగ్ రహిత, ఆల్కహాల్ రహిత క్యాంపస్ గా మర్చుకుందామాని అనతి కాలంలోనే ముఖ గుర్తింపు హాజరును ఉపయోగంలోకి తెస్తున్నట్లు, తరగతి గదిని వదలవద్దన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం న్యాక్ ఎం గ్రేడ్ యూనివర్సిటీ అని రుసా నిధులతో కేహబ్ ను వినియోగంలోనికి తీసుకురావడం, ఆంగ్ల భాషాపై పట్టుతో ఉపాధి, అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. గౌరవ అతిథిగా కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ ఎంతో గొప్ప అలుమ్ని కలిగిన విశ్వవిద్యాలయం కాకతీయ యూనివర్సిటీ పేద, గ్రామీణ విద్యార్థులను గొప్ప విద్యార్థులుగా ఈ యూనివర్సిటీ నుంచి చాలామంది నాయకులుగా మార్చిన యూనివర్సిటీ అని, చాల పటిష్టమైన విభాగాలు ఉన్నాయని, ఉన్న మౌలిక వసతులు వాడుకోవాలని తెలిపారు. ఆచార్య సురేష్ లాల్ విశ్వవిద్యాలయంలో ఉన్న వివిధ విభాగాలు, వాటి పరిశోధన సామర్థ్యాలు, ఉన్న మానవ వనరులను వివరించారు. అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని, ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట పరిధిలో కఠిన చర్యలు ఉంటాయని, అవగాహనతో ర్యాగింగ్ ను నిర్మూలించవచ్చున్నారు. ర్యాగింగ్ పాల్పడితే డిబార్, ప్రవేశ రద్దుతో పాటు చట్ట పరంగా చర్యలు ఉంటాయన్నారు. ఒకసారి ర్యాగింగ్ కు పాల్పడితే వారి కెరిర్ పై దుష్ప్రభావం ఉంటుందని, నివారణతో సత్ఫలితాలు, విద్యార్థి ప్రవేశం పొందిన నాడే అఫ్ఫిడవిట్ సమర్పించటం జరిగుతుందని, దానిలో ఈ నిబంధనలు ఉంటాయన్నారు. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ నార్కోటిక్స్ పి.రమేష్ కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు, మాదక ద్రవ్యాలు వాడినా, తమ వద్ద వాటిని కలిగి ఉన్నా, అందించినా చట్టరీత్య నేరం. విద్యార్థిగా చదువు పైనే దృష్టి కలిగి, మంచి వారితో స్నేహం చేయాలన్నారు. మొదట సిగరెట్ తో, తదుపరి గంజాయితో, అనంతరం సింథటిక్ డ్రగ్స్ తో, చివరికి ఇంజక్షన్ల రూపంలో మాదక ద్రవ్యాలకు బానిస అవుతున్నారని వివరించారు. విద్యార్థులు రెండు సంవత్సరాలలో తమ విలువైన జీవితం బుగ్గిపాలవుతుందని, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచటం జరుగుతుంది, అవసరమైతే 1908 కు కాల్ చేయాలని తెలిపారు. ప్రముఖ న్యాయవాది హనంకొండ పూర్వపు బార్ కౌన్సిల్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు లీగల్ అవేర్నెస్ ఆన్ సెక్సువల్ హరేస్మేంట్ అండ్ స్టూడెంట్ రైట్స్ అనే అంశంపై మాట్లాడుతూ ప్రతి కళాశాలలో ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఉండాలని, హరేస్మేంట్ పై నోటి మాట ద్వార కానీ, రాత పూర్వకంగా గాని కంప్లైంట్ ఇవ్వవచ్చున్నారు. 90 రోజులలో దాని పై చర్య తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి సెక్సువల్ హరేస్మేంట్ అండ్ స్టూడెంట్ రైట్స్ పై అవగాహన కల్పించాలన్నారు. కౌన్సిలింగ్ కు సపోర్ట్ చేయాలి, కంప్లైంట్ వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. చట్టం ప్రకారమే కాకుండా, యు.జి.సి సైతం నిబంధనలు తీసుకోచ్చిందన్నారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి మాట్లాడుతూ చదువుతో పాటు నైపుణ్యాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం విశ్వవిద్యాలయంలో 17 సెల్ లు ఉన్నాయన్నారు. యు.జి.సి సమన్వయ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం చాల ప్రత్యేకమైనదని, మంచి గ్రీన్ కవర్, చెక్ డ్యామ్ ల నిర్మాణం ద్వార నీటి లభ్యత పెరిగిందన్నారు. వసతి గృహాల సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, దివ్యంగా విద్యార్థులకు రాయితీలు కల్పిస్తున్నట్లు, ఆర్.ఓ ప్లాంట్ లు వినియోగంకు తీసుకోని వచ్చినట్టు, వసతి గృహాలలో ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాలు కలిగి ఉండటం నేరమన్నారు. డీన్ ఆచార్య హనుమంత్ మాట్లాడుతూ మూడనమ్మకాలకు దూరంగా, విమర్శనాత్మకంగా ఆలోచించాలన్నారు. ప్లేస్ మెంట్ సెల్ డైరెక్టర్ చిర్రా రాజు మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయంగా కాకతీయ యూనివర్సిటీని తీసుకు రావాలన్నారు. కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య మాట్లాడుతూ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వసతులు వాడుకోవాలని వివరించారు. జాతీయ సేవ పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో 4 జాతీయ సేవా పథకం యూనిట్ లు ఉనట్టు, డిసెంబర్, జనవరి నెలలలో విద్యార్థులకు డిసాస్టర్ మేనేజ్మెంట్ పై శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. కంప్యూటర్ సెంటర్ సంచాలకులు డాక్టర్ బి. రమ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సెంటర్ లో సేవలను మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 7.00 వరకు వినియోగించుకోవచ్చున్నారు. మహిళా అధ్యయన కేంద్ర సంచాలకులు డాక్టర్ బి. దీపా జ్యోతి మాట్లాడుతూ విద్యార్థినిలు మహిళా సాధికారత కలిగి ఉండాలని, సైబర్ బ్లూఇంగ్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనరావు మాట్లాడుతూ ఆంగ్ల భాషా నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస అభివృద్ధికి 6 వారాల శిక్షణ కార్యక్రమాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్లు, కేవలం రెండు వందల రూపాయల రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర గ్రంథాలయ మెంబెర్ ఇంచార్జ్ డాక్టర్ బి. రాధిక రాణి మాట్లాడుతూ కేంద్ర గ్రంథాలయంలో ప్రతి ఒక్కరు తమ పేరు నమోదు చేసుకొని పుస్తకాలు పొందవచ్చన్నారు. ఒక లక్షా నలభై వేల పుస్తకాలు, ఆన్లైన్ జర్నల్స్, పోటి పరిక్షలకు సంబందించిన సెల్, ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వసతి గృహాల అదనపు సంచాలకులు డాక్టర్ ఎడ్ల సుజాత మాట్లాడుతూ మహిళా వసతి గృహాలలో వైఫై సదుపాయం, ఆర్.ఓ ప్లాంట్ సదుపాయం, జిమ్ సదుపాయం ఉన్నాయని, క్రమశిక్షణతో మెలగాలన్నారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ క్యాంపస్ లైఫ్ ను ఎంజాయ్ చేయటమేకాదు, లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. యూనివర్సిటీని అర్థం చేసుకొని, విభాగాలలో హాజరు కావాలన్నారు. సభ ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. స్వాగతోపన్యాసం కోలా శంకర్, వందన సమర్పణ డాక్టర్ మమత చేశారు.

# జనంతో మమేకమవుతూ..

**వేద న్యూస్, ఇల్లందకుంట:**





కనగర్తి గ్రామ ప్రజలందరితో మమేకమవుతూ.. బ్యాట్ గుర్తుకు ఓటేయాలని కోరుతూ సర్పంచ్ అభ్యర్థి రామంచ సంపత్ ప్రచారం నిర్వహిస్తున్నారు. క్యాంపెయిన్లో భాగంగా ఆయన గ్రామ పెద్దలు, యువతీ యువకులతో పాటు ప్రజలందరినీ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సేవే మార్గంగా ముందుకొచ్చిన తనను ఆదరించి .. ఓట్లతో ఆశీర్వదించాలని ప్రతీ ఒక్కరినీ పేరుపేరున సర్పంచ్ అభ్యర్థి సంపత్ కోరుతున్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, సేవే తన పథమని వెల్లడించారు. గ్రామ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధిని కాంక్షిస్తూ.. ముందుకొచ్చిన తమకు అండగా నిలవాలని ప్రజలను వినమ్రంగా కోరుతున్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..**

గ్రామ పరిధిలో సమస్యల పరిష్కారానికి తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి సంపత్ వెల్లడిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో కోతుల బెడదకు చెక్ పెట్టానని, కొండెంగను తీసుకొచ్చి.. కోతులను దాదాపుగా ఊరి నుంచి తరలివెళ్లేలా చేశానని చెప్పుకొస్తున్నారు. గ్రామ సమూల రూపురేఖలను మార్చి.. అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు తాను గ్రామ ప్రజలందరి మద్దతు, సహాయ సహకారాలు, అభిప్రాయాలను తీసుకుని పని చేస్తానని హామీ ఇస్తున్నారు

**ప్రజాశ్రేయస్సుయే ధ్యేయం**

ప్రజాశ్రేయస్సుయే తన ధ్యేయం అని రామంచ సంపత్ స్పష్టం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమం.. తో పాటు యువతీ యువకులకు సంబంధించిన విషయాలపైన శ్రద్ధ వహిస్తానని చెబుతున్నారు. ప్రచార పర్వంలో సంపత్ దూసుకెళ్తున్నారు. ఇప్పటికే రైతులకు సంబంధించిన విషయాలపైన స్పష్టమైన హామీలు ఇవ్వగా, వారు రామంచ సంపత్ తో పాటు ఆయన వర్గానికి సంబంధించిన వార్డుమెంబర్లకు ఓట్లు వేయాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. కాగా, తనకు ఓట్లు వేసి సర్పంచ్గా ఒక్క అవకాశమిస్తే.. తాను చిత్తశుద్ధితో గ్రామ ప్రథమ పౌరుడిగా చక్కటి సేవలు అందిస్తానని సర్పంచ్ అభ్యర్థి రామంచ సంపత్ చెబుతున్నారు.

# లోకల్ ఫైట్‌లో 'సబ్బని'!?

- రాష్ట్ర రాజధాని నుంచే సర్పంచ్ ఎన్నికల పర్యవేక్షణ
- రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ చేసే వారికి సపోర్ట్!
- మూడో విడతలో హుజూరాబాద్, జమ్మికుంట మండలాలపై ప్రత్యేక దృష్టి

**వేద న్యూస్, హుజూరాబాద్:**



ప్రముఖ సామాజికవేత్త, మల్టీనేషనల్ ఐటీ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్, సిర్సపల్లి వాసి సబ్బని వెంకట్.. స్థానిక సమరంలో ఎంట్రీపై దృష్టి సారించినట్టు తెలుస్తున్నది. హుజూరాబాద్ నియోజకవర్గ పరిదిలో లోకల్ పోల్స్‌లో సర్పంచ్ అభ్యర్థులు ప్రచారపర్వంలో ముందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే తన వర్గం అభ్యర్థులకు మద్దతుగా నియోజకవర్గానికి రానున్నట్టు సమాచారం. రాజకీయ పార్టీలకు , రాజకీయాలకు అతీతంగా, ప్రజాసేవలో ఉన్నవారికి మద్దతు ఇచ్చే అవకాశం ఉందని టాక్. కాగా, తొలి రెండు విడతలలో స్థానిక పంచాయతీ సమరాన్ని ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచే మానిటర్ చేసిన సబ్బని వెంకట్.. ప్రత్యేకంగా మూడో విడత కోసం హుజురాబాద్, జమ్మికుంట మండలాలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు సమాచారం. రాజకీయాలకు అతీతంగా సేవకు ప్రాధాన్యతనిచ్చే.. ప్రజాక్షేత్రంలో ప్రజల పలవరింతనే ప్రధాన ఎజెండా ఉన్న సర్పంచ్ అభ్యర్థుల తరఫున వారి విజయాన్ని కాంక్షిస్తూ.. సబ్బని వెంకట్ మద్దతు ఇస్తారనే ప్రచారం కూడా సాగుతోంది.

**సేవావాదులకు సపోర్టు!**

సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారిలో సేవావాదులకు సపోర్టు ఇచ్చేందుకు సబ్బని వెంకట్ నిర్ణయం తీసుకున్నారని వినికిడి. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు, యువత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలంటే.. తమ ప్రాంతంలో చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు రావాలంటే సేవా దృక్పథం ఉన్న వారు ఆయా గ్రామాల ప్రథమ పౌరులుగా ఉంటే.. వారు సాధించుకునేందుకు అడుగులు పడతాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుంది. ఈ నేపథ్యంలో సామాజిక చైతన్యం, సేవా దృక్పథం, యువతకు ప్రాధాన్యత, మౌలికమైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు వంటి వాటికి ప్రాధాన్యతనిచ్చే సర్పంచ్ అభ్యర్థుల విషయమై సబ్బని వెంకట్ పరిశీలన చేసి.. కొందరికి మద్దతు ఇస్తారనే టాక్ నడుస్తోంది. మొత్తంగా గ్రామాల్లో ఇప్పటికే పొలిటికల్ వాతావరణం రంజుగా సాగుతుండగా, సబ్బని వెంకట్ ఎంట్రీతో రాజకీయాలు మరింతగా హీటెక్కే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. యువవాదిగా పేరున్న సబ్బని వెంకట్ మద్దతుతో ఆయా గ్రామాల్లో సమీకరణాలు మారిపోయి.. సర్పంచ్‌లుగా సేవావాదులు విజయం దిశగా అడుగులు పడబోతున్నాయనే వాదనలూ వినిపిస్తున్నాయి.

# పచ్చటి ప్రకృతి ఆనవాళ్ల 'దేవునూరు'

- ఇనుపరాతిగుట్టలకు అతి సమీపంలో ఊరు
- వ్యవసాయమే గ్రామస్తుల ప్రధాన ఆదాయ వనరు
- జానపద పరిశోధనలో వేగు చుక్క బిరుదురాజు స్వగ్రామం
- తొలి సర్పంచ్‌గా కుడితాడి రాజన్న.. ప్రస్తుత ఫైట్‌లో నెగ్గేదెవరో?



**వేద న్యూస్, హన్మకొండ:**




పచ్చటి ప్రకృతి ఆనవాళ్లు 'దేవునూరు' గ్రామ సొంతం అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గ్రామ నలుమూలల ఎటు చూసినా.. గుట్టలు, పచ్చని చెట్లు, ప్రకృతి రమణీయ దృశ్యాలు, కష్టజీవులు, వ్యవసాయమే ఆలంబనగా సాగే మనుషులు కనిపిస్తారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని దేవునూరు గ్రామ.. సమీపంలోని ఇనుపరాతి గుట్టలు... ప్రకృతి పరిమళత్వానికి మారు పేరు అని చెప్పొచ్చు.

**రామరాజు జన్మించిన ఊరు**

జానపద పరిశోధనలో వేగు చుక్క బిరుదురాజు రామరాజు స్వగ్రామం 'దేవునూరు'.. వ్యవసాయమే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ఈ గ్రామంలో సుమారు సుమారుగా 2,100 ఓట్లు ఉన్నాయి. స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో కొనసాగుతున్న ఈ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో వెరీ టఫ్ ఫైట్ నడుస్తున్నట్లు తెలుస్తున్నది.

**గ్రామ తొలి సర్పంచ్ కుడితాడి రాజన్న**

దేవునూరు గ్రామ తొలి సర్పంచ్‌గా కుడితాడి రాజన్న సేవలందించారు. ఆ తర్వాతి క్రమంలో కుడితాడి లింగన్న, ఏ.కొలె రాజేశ్వర్‌రావు, బి.అప్పని మల్లయ్య, రాజుగారి జగన్నాథం,ఏ.కృష్ణా రెడ్డి,.బి.నాగుర్ల శంకరయ్య,రత్నాకర్ రెడ్డి,చిర్ర వీరయ్య, రాజుగారి అరుణ, పొడిశెట్టి స్వామి, తుమ్మనపల్లి రాజేంద్ర- శ్రీనివాస్, చిర్ర కవిత- కుమార్‌లు పని చేశారు. గ్రామ ప్రథమ పౌరులుగా వీరు అందరి వారి టర్ములలో గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు తమ వంతు కృషి చేశారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ సర్పంచు ఎన్నికలలో పోటీ రసవత్తరంగా మారింది. పోటీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల మధ్యే ఉండనుందని తెలుస్తున్నది. ప్రస్తుత సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి హింగే రవీందర్, కాంగ్రెస్ తరఫున రాజుగారి అరుణ, బీజేపీ బలపరిచిన గాజుల సంపత్ బరిలో నిలవగా, స్వతంత్ర అభ్యర్థిగా కొంగంటి సందీప్ బరిలో నిలిచారు. మరి కొన్ని గంటల్లోనే జరగనున్న ఎన్నికల్లో ఈ సారి 2025 సర్పంచ్ ఎన్నికలలో గెలిచే ప్రథమ పౌరుడు ఎవరనేది ప్రజలు తేల్చనున్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**హైదరాబాద్ వేద న్యూస్ :**




బాగ్ లింగంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురయ్యారు. పాఠశాల సిబ్బంది వైద్య చికిత్స నిమిత్తం కింగ్ కోఠి హాస్పిటల్‌కు తరలించారు. 16 మంది విద్యార్థులు కింగ్ కోటి హాస్పిటల్‌కు తరలించగా, మరో ఆరు మందిని నిలోఫర్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, ఈ విషయంపై కింగ్ కోఠి మెడికల్ సూపరిం టెండెంట్ సంతోష్ స్పందించారు.విద్యార్థులు రాత్రి వారు తిన్న ఆహారం కలుషితం కావడం వల్ల వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్నారు. డీహైడ్రేషన్ కారణంగా పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు అందరి కండిషన్ స్టేబుల్‌గా ఉందని, పిల్లల ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

వేద న్యూస్

శనివారం డిసెంబర్ 13, 2025

## వైభవ్ సూర్యవంశీ ధమాకా ఇన్నింగ్స్

### - 14 సిక్సర్లు, 9 ఫోర్లతో 171 రన్స్..



**వేద న్యూస్ డెస్క్:**

దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా అండర్%-%19 పోరులో భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మైదానాన్ని మింగేసే ఇన్నింగ్స్ ఆడాడు. యూఏఈతో జరుగుతున్న మ్యాచ్‌లో కేవలం 95 బంతుల్లోనే 171 పరుగులు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లపై రెచ్చిపోయాడు. అతని బ్యాటింగ్ ధాటికి మైదానం దద్దరిల్లిపోయింది. సూర్యవంశీ ఇన్నింగ్స్‌లో నాలుగుదిశలా ప్రహారాలు కురిశాయి. 14 సిక్సర్లు, 9 ఫోర్లతో సునామీ తరహా దాడి చేసి ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. కేవలం కొన్ని పరుగుల దూరంలో డబుల్ సెంచరీని కోల్పోయినా, అతడు సాధించిన స్కోరు అండర్ - 19 క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన భారత బ్యాటర్‌ల్లో రెండో స్థానాన్ని అందుకుంది. ఈ ఇన్నింగ్స్‌తో వైభవ్ అనేక రికార్డులకు కొత్త రూపం ఇచ్చాడు. ఒక్క మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లను కొట్టిన అండర్ - 19 ఆసియా కప్ బ్యాటర్‌గా ఆయన పేరు నమోదు అయింది. 2017లో ఆఫ్ఘన్ బ్యాటర్ దార్విష్ రసూలీ బాదిన 10 సిక్సర్ల రికార్డును వైభవ్ 14 సిక్సర్లతో దుమ్ము దులిపేశాడు. అంతేకాకుండా, అండర్ - 19 ఆసియా కప్ మొత్తం టోర్నీలో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా కూడా అతను రసూలీ రికార్డును చెరిపేశాడు. రసూలీ 22 సిక్సర్లతో ఉన్న రికార్డును వైభవ్ 26 సిక్సర్లతో అధిగమించాడు. యూఏఈపై అతని ఇన్నింగ్స్ భారత జట్టుకు భారీ ఊపును అందించింది. పవర్‌హిట్టింగ్, ధైర్యం, స్ట్రైక్ రేట్ లేకుండా, సూర్యవంశీ ఆడిన ఈ ఇన్నింగ్స్ యువతలో కొత్త ఆశలు నింపింది.

## అందరి ఆశీస్సులు కోరుతూ..

- ప్రచారపర్వంలో పూజ ముందంజ..
- కత్తెర గుర్తుకు ఓటేయాలని విస్తృత క్యాంపెయిన్
- ప్రజలే కేంద్రబిందువుగా ముందుకెళ్తాం..
- జనంతో మమేకమై..వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- కాట్నపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓగుల పూజ రాజేందర్





**వేద న్యూస్, సుల్తానాబాద్:**

కాట్నపల్లి గ్రామ ప్రజలందరితో మమేకమవుతూ.. కత్తెర గుర్తుకు ఓటేయాలని కోరుతూ సర్పంచ్ అభ్యర్థి ఓగుల పూజ రాజేందర్ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. నిరుపేదల పక్షాన నిలుస్తూ.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగినట్టు అభ్యర్థి పూజ రాజేందర్ చెబుతున్నారు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రజలే కేంద్రబిందువుగా పరిపాలన సాగిస్తామని, జనంతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిస్తున్నారు.

**సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా..**

సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా.. తమ వంతు కృషిని బాధ్యతగా నిర్వర్తిస్తామని పూజ వెల్లడిస్తున్నారు. కాట్నపల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజలందరి ఆశీస్సులు కోరుతున్నారు. నిండు మనసుతో ప్రతీ ఒక్కరూ తమకు మద్దతు తెలపాలని అభ్యర్థిస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓటేసి తమను భారీ మెజారిటీతో సర్పంచ్‌గా గెలిపించాలని పూజ రాజేందర్ కోరుతున్నారు.

**సేవకులకే పట్టం**

తనను సర్పంచ్‌గా గెలిపిస్తే.. నిత్యం ప్రజలందరికీ ‘పిలుపు’ దూరంలోనే అందుబాటులో ఉంటానని, కాట్నపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజలసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పూజ రాజేందర్ వెల్లడిస్తున్నారు. సుల్తానాబాద్ మండలంలోనే అగ్రగ్రామిగా కాట్నపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దే బాధ్యతను తాము తీసుకుంటామని పూజ రాజేందర్ దంపతులు స్పష్టం చేస్తున్నారు. తమకు ఒక్కసారి అవకాశమివ్వాలని .. కత్తెర గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని, ప్రజలను వినమ్రపూర్వకంగా అభ్యర్థిస్తున్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో తాము సర్పంచ్‌గా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.


## మెస్సీ మ్యాచ్‌కు పాస్ తప్పనిసరి

**వేద న్యూస్ డెస్క్:**



ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 13న జరగనున్న మెస్సీ ఫుట్‌బాల్ పోరుకు సిద్ధతలు పూర్తి అయ్యాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఈ ఆటగాడిని ప్రత్యక్షంగా చూడడానికి వేలాది అభిమానులు రానుండటంతో, భద్రత విషయంలో పోలీసులు ఎలాంటి రాజీపడటం లేదు. టికెట్ లేదా పాస్ లేని వారికి ఏ పరిస్థితుల్లోనూ స్టేడియంలోకి ప్రవేశం ఉండదని రాచకొండ కమిషనరేట్ స్పష్టం చేసింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సమీక్షలో స్టేడియం భద్రత, 39 వేల సీట్ల సామర్థ్యం, ట్రాఫిక్ నియంత్రణ, ప్రేక్షకుల సౌకర్యాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి విభాగం సమన్వయంతో ఈ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరగాలని సూచించారు. అభిమానులు పోలీసుల సూచనలను పూర్తిగా పాటించడం అత్యంత అవసరమని అధికారులు తెలిపారు. స్టేడియం చుట్టుపక్కల ట్రాఫిక్ మార్గాల్లో మార్పులు ఉండే అవకాశం ఉన్నందున, ముందుగానే వచ్చినట్లయితే అసౌకర్యాలు తగ్గుతాయని సూచించారు. ఉప్పల్ స్టేడియంలో మెస్సీ మ్యాచ్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమల్లోకి వస్తున్నాయి.

## రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకున్న వినేశ్ ఫొగాట్



**వేద న్యూస్ డెస్క్:**

ప్రముఖ భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మరోసారి కీలక నిర్ణయంతో క్రీడాభిమానుల్లో చర్చనీయాంశంగా మారారు. కొద్ది రోజుల క్రితం పారిస్ ఒలింపిక్స్‌లో జరిగిన వివాదం తర్వాత రిటైర్‌మెంట్ ప్రకటించిన వినేశ్, ఇప్పుడు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌కి అర్హత సాధించిన ఆమె, కేవలం 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉండటమే కారణంగా పోటీలో నుంచి తప్పించబడిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. ఈ సంఘటన తర్వాత భావోద్వేగంతో రిటైర్‌మెంట్ ప్రకటించిన వినేశ్, ఇప్పుడు తిరిగి మళ్లీ మేటింగ్‌పై అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. తన క్రీడా జీవితాన్ని ఆపేయడానికి ఇది సరైన సమయం కాదని, ఇంకా దేశానికి శ్రేష్ఠ ఫలితాలు అందించగలనని భావించినట్లు తెలిసింది. తన కుటుంబం, కోచ్‌లు, అభిమానుల ప్రోత్సాహం కూడా ఆమె నిర్ణయం మారడానికి ప్రధాన కారణమైంది. వినేశ్ మళ్లీ మ్యాట్‌పైకి రావడం భారత రెజ్లింగ్‌కు పెద్ద బలమే. రాబోయే పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

## అఖండ 2 నిర్మాతలకు పెద్ద ఊరట

### - హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక నిర్ణయం

**వేద న్యూస్ డెస్క్:**




నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన ‘అఖండ 2: తాండవం’ చిత్రానికి సంబంధించిన టికెట్ ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను సింగిల్ బెంచ్ నిలిపివేయడంతో ఏర్పడిన అనిశ్చితి తొలగింది. తాజా పరిణామంగా, నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం టికెట్ ధరలను పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను గురువారం సింగిల్ బెంచ్ రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే ఈ రోజు జరగాల్సిన ప్రీమియర్ షోలు కూడా నిలిపివేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయంతో చిత్రబృందం భారీ ఇబ్బందుల్లో పడింది. వెంటనే నిర్మాతలు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా, వారి వాదనలు పరిశీలించిన కోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై ఈ నెల 14 వరకు స్టే విధించింది. అర్థం ఏమిటంటే టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోల నిర్వహణపై ఏర్పడిన అడ్డంకులు తాత్కాలికంగా తొలగిపోయాయి. ‘అఖండ 2’ టీమ్ ఊపిరి పీల్చుకుంది. అలాగే కేసు తదుపరి విచారణను డిసెంబర్ 15కి కోర్టు వాయిదా వేసింది. తాత్కాలిక ఉపశమనం లభించిన ఈ నిర్ణయంతో చిత్రం విడుదల కార్యక్రమాలు మళ్లీ సజావుగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

## ధురంధర్ చూసి ఫిదా అయిన బన్నీ

### - రణ్‌వీర్ షోపై అల్లు అర్జున్ ప్రశంసల జల్లు !

**వేద న్యూస్ డెస్క్:**



బాలీవుడ్ బాక్సాఫీస్‌పై భారీ వసూళ్ల వర్షం కురిపిస్తున్న ‘ధురంధర్’ సినిమా ఇప్పుడు టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ను కూడా ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన బన్నీ, ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, చిత్రంపై ప్రశంసలు కురిపించాడు. సినిమా చూసిన వెంటనే స్పందించిన అల్లు అర్జున్ రణ్‌వీర్ సింగ్ పోషించిన పాత్రను ఆకాశానికెత్తాడు. రణ్‌వీర్ ప్రతి సన్నివేశంలో ఒళ్లు గగుర్పొడిచేలా నటించాడని, సినిమా మొత్తానికి అతనే హైలైట్‌గా నిలిచాడని ప్రశంసించాడు. సినిమా స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లిన మాధవన్, అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ నటనలపై కూడా బన్నీ ప్రశంసలు వెల్లువెత్తాయి. హీరోయిన్ సారా అర్జున్ నటన కూడా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అభినందించాడు. చిత్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సాంకేతిక విభాగాల పనితనం, అద్భుతమైన సౌండ్‌ట్రాక్, టాప్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్ ఈ సినిమాకు పక్కాగా నిలిచాయని అల్లు అర్జున్ పేర్కొన్నాడు. ఈ చిత్రాన్ని నిర్మించిన జ్యోతి దేశ్‌పాండే, జియో స్టూడియోస్ బృందానికి తన అభినందనలు తెలియజేశాడు. ముఖ్యంగా దర్శకుడు ఆదిత్య ధర్ పనితీరును అల్లు అర్జున్ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. పట్టుదల, విజన్, అద్భుతమైన కథనంతో ఆదిత్య ధర్ ఇండస్ట్రీకి గొప్ప దర్శకుడిగా నిలిచాడని బన్నీ అభిప్రాయపడ్డాడు. మొత్తం మీద ‘ధురంధర్’ సినిమా తనను బాగా ఆకట్టుకుందనీ, అందరూ తప్పకుండా థియేటర్లలో వీక్షించాలని సూచించాడు. భారత్‌లో వసూళ్ల సునామీ సృష్టిస్తున్న ఈ చిత్రం, స్టార్ హీరోల ప్రశంసలను సైతం సొంతం చేసుకుంటూ మరింత హైప్‌ను సంపాదించుకుంటోంది.

## బోల్డ్, వినోదంతో మెరిసిన ‘3 రోజెస్ సీజన్ 2’ ట్రైలర్

**వేద న్యూస్ డెస్క్:**




తెలుగు ఓటీటీ వేదికలో హిట్‌గా నిలిచిన ‘3 రోజెస్’ వెబ్ సిరీస్ ఇప్పుడు కొత్త సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. సీజన్ 2 ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రలు పోషించగా, ఈసారి ఇషా రెబ్బాతో కలిసి రాశీ సింగ్, కుషిత కల్లపువారు కొత్త ‘రోజెస్’గా కనిపించనున్నారు.ట్రైలర్ పూర్తి బోల్డ్, ఫన్ ట్రీట్‌తో సాగిపోగా, ముగ్గురు పాత్రలు తమ జీవితాల్లో ఎదురయ్యే సంఘటనలను, ప్రేమ - వివాహాలపై వారి ఆలోచనలను, మహిళల స్వతంత్రతను వినోదాత్మకంగా చూపించారు. కామెడీ రంగంలో వైవా హర్ష, సత్యలు అదనపు రంగులు అద్దారు.ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కరవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా వేదికలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే వైరల్ అవుతున్న ట్రైలర్ ఈసారి సీజన్ మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌తో రానుందనే భావనను స్పష్టంగా చూపించింది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073